తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 02 జూలై 2026

పేజీలు : 8


# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

## సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- బీఎల్‌వోలు ప్రతి ఓటరికి ఫారం నింపడంలో అవసరమైన సహకారం అందించాలి**

**- సేకరించిన ఫారాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

**- ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**- ఎలిగేడు మండలం శివపల్లి,సుల్తానాబాద్ మున్సిపల్,2వ వార్డులో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ,రెబ్బల్ దేవ్‌పల్లిలో భూముల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను,సుల్తానాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం,పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న భూముల సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఫారాల పంపిణీ, సేకరణ, ఆన్‌లైన్ నమోదు పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఓటర్లు ఫారాలను సక్రమంగా నింపేందుకు అవసరమైన సహకారం అందించాలని, వివరాలు పూర్తిగా నమోదు అయ్యేలా మార్గనిర్దేశనం చేయాలని తెలిపారు.ఓటర్లు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఎప్పటికప్పుడు సేకరించి, వాటి వివరాలను ఆలస్యం చేయకుండా నిరంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పరిరక్షణకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వేను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ లు యాకన్న, ఎండి,బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,సంబంధిత బీఎల్‌వోలు ,తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడి పై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదర్శం

**❍ తన సొంత పొలంలో మూడు ఎకరాల లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

**❍ రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం**



**ఎలిగేడు,జూలై 01 (జనంసాక్షి)** ఆయిల్ ఫామ్ తోటల పెంపకం తో అధిక లాభాలు పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేకుండా 25 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ప్రభుత్వ విప్ విజయ రమణారావు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో గల తన సొంత పొలం 3 ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మూడు ఎకరాల్లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జై రమణారావు మాట్లాడుతూ, పంటల మార్పిడి రైతంగానికి సూచించడమే కాకుండా తానే స్వయంగా ఆయిల్ ఫామ్ తోటలను పెట్టి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అత్యధికంగా సాగు చేసే నియోజకవర్గం పెద్దపల్లి నియోజకవర్గం అని ఆయన అన్నారు. 2.47 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించిన నియోజకవర్గంగా పెద్దపెల్లి నిలిచిందన్నారు. మార్క్ఫెడ్ ద్వారా రాష్ట్రంలో ఒక పెద్దపల్లి నియోజకవర్గంలో 31 వేల మెట్రిక్ టన్నుల మక్కలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అవసరమైతే యూరియాను తెప్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల్లోనే తప్ప చేతల్లో మాత్రం రైతులకు ఎలాంటి ఉపయోగపడటం లేదన్నారు. వడ్లు, మక్కల కొనుగోలులో రాష్ట్రానికి ఎలాంటి ఊహాచేయూత అందించడం లేదని అన్నారు. అయోధ్య నిర్మాణంలో జరిగిన బాగోతం బిజెపి కి చరిత్రలో మాయని మచ్చగా నిలుస్తోందన్నారు. దేశ ప్రజలు ఈ విషయంలో ముక్కున వేలేసుకుంటున్నారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఒంటరి మహిళలకు పూర్తి సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, అగ్రికల్చర్ జిల్లా అధికారులు, తహసిల్దార్,ఆయిల్ ఫార్మ్ సిబ్బంది కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలి

## ఓటర్లకు బీఎల్ఓ లు సహాయం అందించాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 01 (జనంసాక్షి);** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో బూత్ నంబర్ 163,164, 166 కేంద్రాల పరిధిలో బుధవారం నిర్వహించగా,జిల్లా కలెక్టర్ పరిశీలించి,పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ) లు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఫారాలతోపాటు ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తీసుకోవాలని సూచించారు.ఫారంలో అన్ని వివరాలు పక్కాగా నింపాలని ఆదేశించారు.అన్ని వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.ఇట్టి పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు,తహసీల్దార్ మహేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# వైద్యులు, సీఏలు, పోస్టల్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

## భగత్‌నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ , సీఏ, పోస్టల్ డే వేడుకలు..

## డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు..

**కరీంనగర్ బ్యూరో, జులై 1 (జనంసాక్షి) :** కరీంనగర్ లోని భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో 'లయన్స్ క్లబ్ ఆఫ్ భగత్‌నగర్' ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) డే, పోస్టల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై ఆయా రంగాల నిపుణులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... భూమి పై కంటికి కనిపించే దేవుళ్లు డాక్టర్లు అని, ప్రాణదాతలుగా వారు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు. కమ్యూనికేషన్ రంగంలో టెక్నాలజీ ఎంతగా పెరిగినా, సామాజిక మాధ్యమాలు విస్తరించిన పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందించే సేవలకు ప్రజల్లో ఇప్పటికీ ఒక ప్రత్యేకమైన గుర్తింపు, నమ్మకం ఉన్నాయన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి, పన్నుల విధానాన్ని సక్రమంగా అమలు చేయడంలో చార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. నూతన నిబంధనలు, టెక్నాలజీకి అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం శ్రమించే ఈ మూడు రంగాల వారిని గుర్తించి సన్మానించడం వారిపై ఉన్న గౌరవంతో పాటు భవిష్యత్తులో వారు మరింత బాధ్యతగా పనిచేసేలా ప్రోత్సహిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా భగత్ నగర్ లయన్స్ క్లబ్



నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తోట భూమేశ్వర్, కార్యదర్శి వాసర్ల రామచంద్రం, కోశాధికారి వెంకటేశ్వర రావులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం సామాజిక సేవే లక్ష్యంగా బాధ్యతలు తీసుకున్న వీరు తమకున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్లబ్‌ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్‌లోని లయన్స్ క్లబ్‌లలో భగత్ నగర్ క్లబ్‌ను అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్, సురేష్ నారాయణ్, గాంధీ, సేనారెడ్డి, అంజయ్య, బచ్చు కుమార్, సామ్రాట్ తదితర ప్రముఖులతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లును తనిఖీ చేసిన ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని

**గన్నేరువరం, జూలై 01 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను బుధవారం ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇళ్ల పురోగతిని పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరుపేదలకు వరం లాంటిదన్నారు. సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,గన్నేరువరం అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్ ఆకుల మహేందర్, ఎంపీవో సురేందర్,పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం మండలంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ను కేటాయించాలి..

## సిపిఐ నాయకులు తాసిల్దార్ కు వినతి



**గన్నేరువరం, జూలై 01 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన ఓసి కులాలకు చెందిన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఇప్ప నరేందర్ కి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ అనేక గ్రామాల్లో ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక సంత స్థలం కూడా లేకపోవడం వారి ఉమ్మడి కుటుంబాల్లోని చిన్నచిన్న గదుల్లో నివసిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి, గ్రామాల్లోని ప్రభుత్వ భూమిని గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కోసం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై అధికార యంత్రాంగం పైన ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో పథకం ప్రారంభించింది. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తూ మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. అందులో కొంతమందికి మాత్రమే ఇండ్లు మంజూరు అయినవి ఇంకా చాలామంది అర్హులైన నిరుపేదలకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడం మూలంగా నిరాశ చెందుతున్నారని అన్నారు. మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఓసి కులాలకు చెందిన వారికి ఆర్థిక స్తోమత లేక సొంత స్థలం ఉండి కూడా ఇండ్లను నిర్మించుకోలేకపోతున్నారని కావున మండలంలో అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి ఇల్లు స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అధికారులు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకుల తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య కార్యదర్శి ముల్కల పవన్, మండల నాయకులు మోలుగూరి ఆంజనేయులు, ఎండి నయీమ్, నాయకులు లింగం గణేష్, కొరివి చంద్రయ్య, కొరివి హరీష్, కళ్లెం పోచయ్య, ములుగురి రమేష్, చొక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆర్‌జీ-1లో బొగ్గు ఉత్పత్తి 134శాతం..

## - విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జీఎం..

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో జూన్ మాసాంతానికి బొగ్గు ఉత్పత్తి..ఉత్పాదకతకు సంబంధించిన వివరాలను జనరల్ మేనేజర్ (జీఎం) డి.లలిత్‌కుమార్ వెల్లడించారు.జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీఎం ఉత్పత్తి.. ఉత్పాదకతకు సంబంధించిన వివరాలు వివరించారు. జీడీకే. 1,3వ గనులకు సంబంధించిన 17వేల టన్నులకు 10,279 టన్నులు సాధించి 60శాతంగా నమోదైంది.జీడీకే.2,2ఏ గనులకు సంబంధించి 20వేల టన్నులకు గాను 12,912 టన్నులతో 65శాతంగా ఉత్పత్తి తీసిందన్నారు.జీడీకే.11వ గనిలో 73,500వేల టన్నులకు గాను 41,003 వేల టన్నులతో 56శాతంగా ఉత్పత్తి జరిగిందన్నారు.సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా నుంచి 3,70,000 టన్నులకు గాను 2,35,718 టన్నులతో 64శాతంగా బొగ్గు ఉత్పత్తి నమోదైందన్నారు. అలాగే ఓవర్ బర్డెన్ (ఓబీ) రిమూవల్ (ఆఫ్ లోడింగ్) 15,70,000 టన్నులకు గాను 21,03,528 టన్నులతో 134శాతంగా బొగ్గు ఉత్పత్తి సాధించిందని జీఎం తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో అధికారులు ఎస్‌ఓ టు జియం చంద్రశేఖర్, ఎజిఎం (ఐఇడి) ఆంజనేయులు,పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాజాజీ, డిజియం ఏరియా వర్క్‌షాఫ్ జితేందర్‌సింగ్, డిజియం (ఫైనాన్స్) ధనలక్ష్మీభాయి, డివైపిఎం వేణు, సీనియర్‌పిఒలుశ్రావణ్‌కుమార్,హనుమంతరావు పాల్గొన్నారు.

# నూతన మాల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**వేములవాడ రూరల్,జులై 1(జనంసాక్షి):**



నూతన మాల సంఘం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా అనుకున్నారు. వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ మాల సంఘం నూతన కార్యవర్గమును బుధవారం గ్రామ మాల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కళ్ళెట్ల సురేష్, గౌరవ ఉపాధ్యక్షులుగా సంకసాల రాజేష్, సంఘం అధ్యక్షుడిగా సుదమళ్ళ ఆనందం, ఉపాధ్యక్షులుగా ముత్తయ్య, కోశాధికారిగా కల్లెట్ల నరేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంకషాల శశాంక్, సంకసాల అశోక్, సంకసాల అనిల్, శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, అలాగే సంఘ సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన గ్రామ మాల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు...

# 5న సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్య శిబిరం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం ఏరియా సింగరేణి హాస్పిటల్‌లో ఈ నెల 5న (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు హైదరాబాద్ కొత్తపేటలోని ఓజోన్ హాస్పిటల్‌కు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులచే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నామని సింగరేణి అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో కార్డియాలజీ (గుండె సంబంధిత వ్యాధులు), న్యూరాలజీ (నరాల సంబంధిత వ్యాధులు),యూరాలజీ (మూత్రపిండాల శస్త్రచికిత్స),నెఫ్రాలజీ (కిడ్నీ సంబంధిత వ్యాధులు) విభాగాలకు సంబంధించిన సూపర్ స్పెషలిస్ట్ విభాగాలకు సంబంధించిన వైద్య సేవలు అందించబడతాయి.సూపర్ స్పెషాలిటీ క్యాంపులో ఈ నెల 1 నుంచి 4వరకు (శనివారం) సాయంత్రం 4గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఏరియా హాస్పిటల్ రామగుండంలో హాస్పటల్ బుక్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికార ప్రతినిధి సూచించారు.ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారు మాత్రమే సూపర్ స్పెషాలిటి క్యాంపుకు హాజరుకావాలని కోరారు.రామగుండం ఏరియా.1,2,3, ఏఎల్‌పీ ఏరియాలలో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు,సీపీఆర్ఎంఎస్-ఈ అండ్ సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు,వారి భార్య/భర్తలు,అన్ని గనులు, ఓసిపిలు,వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.66.50 లక్షలు

**వేములవాడ,జులై 1 (జనం సాక్షి)**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు. గత 13 రోజుల కాలానికి గాను భక్తులు చెల్లించిన కానుకల ద్వారా ఆలయానికి రూ. 66,50,742 ల నగదు ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. నగదుతో పాటు భక్తులు స్వామివారికి 36 గ్రాముల మిశ్రమ బంగారం, 4 కిలోల 100 గ్రాముల మిశ్రమ వెండిని కానుకలుగా సమర్పించుకున్నారు.?ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి, డీఈవో భాస్కర శర్మల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సాగింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బందితో పాటు భద్రత కొరకు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కానుకల లెక్కింపు సేవా కార్యక్రమంలో శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.




# తాటి చెట్టు పై నుండి పడ్డ గీత కార్మికుడు

సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) :
మండలంలోని,గొల్లపల్లి గ్రామంలో గున్నాల శ్రీహరి గీతా కార్మికుడు ఉదయం 9 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కిందికి జారి పడిపోయి,తీవ్ర గాయాలతో కరీంనగర్ ప్రభుత్వ దావాఖానాలు చేర్పించడం జరిగిందని,గొల్లపల్లి మాజీ ఎంపిటిసి మోలుగూరి అంజయ్య గౌడ్ తెలిపారు.మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ హాస్పిటల్ చేర్పించడం జరిగిందని మోలుగూరి అంజయ్య గౌడ్ తెలిపారు.తీవ్ర గాయాలైన గున్నాల శ్రీహరిని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్పొరేషన్ నుండి గాని ప్రభుత్వ నుండి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.వారి వెంట గున్నాల నారాయణ మల్లేష్,నరేష్,సత్తయ్య,నాగపూరీ నాగరాజు,చిలువేరు శ్రీకాంత్,తిరుపతి,తదితరులు ఉన్నారు.

# డాక్టర్ నిస్సీ క్రిస్టీన కు ఘన సన్మానం

**ఎలిగేడు,జూలై 01 (జనంసాక్షి) :**



బుధవారము మండల ప్రభుత్వ వైద్యాధికారి నిస్సీక్రిస్టీన ను జాతీయ వైద్యుల దినోత్సవము సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా విల్మికి బోయ సంఘం అధ్యక్షులు,ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్ ఆధ్వర్యములో వివిధ సంఘాలకు చెందిన నాయకులు డాక్టర్ నిస్సీ క్రిస్టీనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారన్నారు.వారు ప్రాణ దాతలు,వైద్యుల సేవలు వెలకట్టలేనివని తెలిపారు.మండల ప్రజలకు వైద్యం అందిస్తూ ఉత్తమ డాక్టర్ గా పేరు తెచ్చుకున్న డాక్టర్ నిస్సీ క్రిస్టీన కు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు సాయి ప్రశాంత్ వివిధ కులావకు చెందిన కుల నాయకులు ముత్కల మల్లేశం,అడ్డగుంట రవి గౌడ్,తాటిపల్లి సతీష్ బాబు,పురుషోత్తం,అజయ్ గౌడ్,సుంకనపల్లి మొగిలి,కొప్పుల శ్రీనివాస్,భోగి రాకేష్,సాత్విక్, నాగరాజు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

## - కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం.. బీజేపీ నేత కందుల సంధ్యారాణి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓ ఏఐఏ) ఆధ్వర్యంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. వేతన సవరణ, పీఆర్పీ బకాయిల చెల్లింపు, సేవా నిబంధనల సవరణ, పదోన్నతుల్లో పారదర్శకత, ఖాళీ పోస్టుల భర్తీ, వైద్య, సంక్షేమ సదుపాయాల మెరుగుదల తదితర డిమాండ్ల సాధన కోసం అధికారులు చేపట్టిన ఈ దీక్షకు మంగళవారం బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి సంఘీభావం తెలిపారు.




దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆమె, నిరాహార దీక్షలో పాల్గొంటున్న అధికారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణి అధికారుల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని పేర్కొన్నారు. కోల్ ఇండియా, సింగరేణి రెండూ కేంద్ర ప్రభుత్వానికి చెందిన బొగ్గు సంస్థలేనని, కోల్ ఇండియా అధికారులకు అమలు చేస్తున్న పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ, ఇతర అలవెన్సులు సింగరేణి అధికారులకు కూడా సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లుగా పీఆర్పీ బకాయిలు పెండింగ్‌లో ఉంచడం సమంజసం కాదని అన్నారు.

సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని, వారి మేధస్సు, అనుభవం, అంకితభావంతోనే సంస్థ సమర్థవంతంగా ముందుకు సాగుతోందని సంధ్యారాణి పేర్కొన్నారు. అలాంటి అధికారుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని, రిలే నిరాహార దీక్షకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

అధికారుల సమస్యలను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. న్యాయం జరిగే వరకు అధికారుల ఉద్యమానికి అండగా ఉంటామని తెలిపారు.

వేతన సవరణను తక్షణమే అమలు చేయడం, సేవా నిబంధనల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, పదోన్నతులను పారదర్శకంగా, సకాలంలో కల్పించడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, వైద్య సదుపాయాలు, సంక్షేమ పథకాలను మెరుగుపరచడం, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలను బలోపేతం చేయడం వంటి న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి వెంటనే అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

సమస్యలను సామరస్యపూర్వక చర్చల ద్వారా పరిష్కరించడం ఉత్తమ మార్గమని పేర్కొన్న సంధ్యారాణి, ఈ నిరాహార దీక్షలు మరింత కాలం కొనసాగకుండా యాజమాన్యం వెంటనే చర్చలు జరిపి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉద్యమంలో పాల్గొంటున్న ప్రతి అధికారికి అభినందనలు తెలియజేస్తూ, వారి పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సి ఎం ఓ ఏ ఐ ఆర్జీ-1 ఏరియా నాయకులు కందుల సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పార్టీ నాయకురాలి మద్దతుతో తమ ఉద్యమానికి మరింత బలం చేకూరిందని, డిమాండ్లు నెరవేరే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (జియాలజీ) టి. అంజయ్య, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. కుమారస్వామి, సర్వే ఆఫీసర్ శామ్యూల్, సీనియర్ అండర్ మేనేజర్ కె. అజయ్, జూనియర్ సర్వే ఆఫీసర్ సంజీవ్ రాజు, జూనియర్ ఇంజనీర్ రాజ్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. సాయి నహాల్‌తో పాటు బీజేపీ మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ, నాయకులు కొట్టే నరేష్, శిలారపు కళ్యాణ్, ఏరుకొండ తిరుపతి, అరవింద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# ఖనిలో జాతీయ వైద్యుల దినోత్సవం..

## వైద్యులను సన్మానించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిమ్స్ మెడికల్ కాలేజీ యాజమాన్యం ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కేక్ కట్ చేసి వైద్యులకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. అలాగే మెడికల్ విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యాభ్యాసం, లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో కష్టపడి చదువుకుని ప్రజలకు సేవ చేసే గొప్ప వైద్యులుగా ఎదగాలని విద్యార్థులకు ఆకాంక్షించారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి అంకితభావం సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపరేషన్ ముస్కాన్-12 విజయవంతానికి అన్ని శాఖల సమన్వయం కీలకం..

## - పెద్దపల్లి,మంచిర్యాల డీసీపీలు..

## - ఆపరేషన్ ముస్కాన్-12పై సమన్వయ సమావేశం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ పోలీసుల మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 2026 జూలై 1 నుంచి జూలై 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్?12 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ తమ కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పరిధిలో నెల రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాల ప్రణాళికతో పాటు అమలు చేయాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. డీసీపీలు మాట్లాడుతూ, తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం,బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులను రక్షించడం,వారికి అవసరమైన సంరక్షణ, పునరావాసం కల్పించి తిరిగి సమాజంలో కలిసేలా చేయడమే ఆపరేషన్ ముస్కాన్?12 ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గల్లంతైన చిన్నారుల ఆచూకీ కోసం సమన్వయంతో గాలింపు చర్యలు చేపట్టాలని,బాలల దోపిడీకి పాల్పడుతున్న వ్యక్తులను,బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్లు (ూఏఖఐ),యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు (ంఊఊఐ), ఆపరేషన్ ముస్కాన్ బృందాలు,జిల్లా బాలల సంరక్షణ అధికారులు,విద్యా శాఖ,వైద్య ఆరోగ్య శాఖ, బాలల సంక్షేమ కమిటీలు,బాలల సంరక్షణ సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేసి తమ సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారిని సురక్షితంగా గుర్తించి,రక్షించి, వారికి దీర్ఘకాలిక పునరావాసం కల్పించడంలో సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని డీసీపీలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోలీసు శాఖ,శిశు సంక్షేమ శాఖ, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (ఎన్‌సీఎల్‌పీ)తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి..

## డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు..

**చిగురుమామిడి జూలై 1(జనంసాక్షి)**
:ఇండ్ల స్థలాలు లేక ఇండ్లు నిర్మించుకోలేని వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, ఆర్థికంగా వెనకబడిన ఓసి కులాలకు చెందిన అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బుధవారం సిపిఐ నాయకులు చిగురుమామిడి మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అర్హులైన వారికి న్యాయం జరిగే విధంగా చూడడం కోసం పైఅధికారులకు తెలియజేస్తామని డిప్యూటీ తహశీల్దార్ తెలిపినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక,స్వంత స్థలం కూడా లేకపోవడం మూలంగా వారి వారి ఉమ్మడి కుటుంబాల్లోని (ఇండ్లల్లో) చిన్న,చిన్న గదులల్లో నివసిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయని,గ్రామాల్లోని ప్రభుత్వ భూములను అధికారులు గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై,అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణం పేరుతో పథకం ప్రారంభించిందనీ,ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తూ మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని,అందులో కొంత మందికి మాత్రమే ఇండ్లు మంజూరు అయినవనీ,ఇంకా అనేక మంది అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడం మూలంగా నిరాశ చెందుతున్నారనీ,ఎల్ వన్,ఎల్ టూ,ఎల్ త్రీ కేటగిరీల పేరుతో అర్హులకు అన్యాయం జరుగుతుందని,మరొక్కసారి అధికారులను క్షేత్ర స్థాయి పరిశీలనకు ప్రభుత్వం పంపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో ఇండ్లు నిర్మించుకొని అందులో జీవనం కొనసాగించాలనే ఆకాంక్షతో అనేకమంది అర్హులైన నిరుపేదలు ఉన్నారని. తక్షణమే ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబానికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని లేని పక్షంలో అర్హులందరినీ సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి,బోయిని వల్లభాయ్ పటేల్,మావురపు రాజు,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్,మండల కౌన్సిల్ సభ్యులు గోలీ బాపు రెడ్డి,ఎం.డి.ఉస్మాన్ పాషా,ఎలగందుల రాజు,మొగిలి ఓదెలు,తమ్మిశెట్టి రవీందర్, రాకం అంజవ్వ,అందె తిరుపతి,మహంకాళి రాములు,తాళ్ళపెల్లి చంద్రయ్య,అనుమోజు జనార్ధన్,కయ్యం వీరయ్య,చెంచల రవి,బద్దం కొమురెల్లా రెడ్డి,నాయిని సురేష్,పీచు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు అందజేత

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక జులై 1(జనం సాక్షి)**

వీణవంక మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు గ్రామాలలో ఇంటి వద్దకు వెళ్లి చెక్కులు నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు ఆర్థికంగా కొంతమేర ఊరట కలిగిస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.వీణవంక మండలంలోని 7 గ్రామాల్లో12 చెక్కులను వారు బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఇంటి వద్ద అందజేశారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగురి ప్రశాంత్,వడ్డేపల్లి భూమయ్య, నాయకులు చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి, అడిగొప్పుల సత్యనారాయణ, సిద్ధంపల్లి మహిపాల్ రెడ్డి,రాంపల్లి రాములు,తాళ్లపల్లి మహేష్,ఎండి యాసీన్,గెల్లు రమేష్,గెల్లు కుమార్, వంశీ,సంపత్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నీల పున్నం,తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిక్సర్ పొట్లంలో బల్లి

### యజమాని పై కేసు నమోదు

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలకలం

### బాలాజీ స్వీట్ హౌస్ మూసివేత

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 01 (జనం సాక్షి);**

సిరిసిల్లలో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లోపం మరోసారి బట్టబయలైంది.సిరిసిల్లలో రోజు రోజుకు కల్తీ వ్యాపారులు బరితెగిస్తున్నారు.కాసుల కక్కుర్తి తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే అనుచితంగా ప్రవర్తిస్తూ ప్రజల పైనే తిరగబడుతున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.సిరిసిల్ల పట్టణంలో మంగళవారం రోజు స్థానిక బాలాజీ స్వీట్ హౌస్ లో ఓ వ్యక్తి మిక్చర్ ప్యాకెట్ కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి తెరిచి చూడగా అందులో చనిపోయిన బల్లి కనిపించింది.ఈ విషయంపై షాప్ యజమానిని వివరణ కోరగా షాప్ యజమాని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు, అనుచితంగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధితుడు



పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,పోలీసులు తనిఖీ చేసి ప్రాథమిక విచారణ చేపట్టారు. అనంతరం బాలాజీ స్వీట్ హౌస్ యజమానిపై కేసు నమోదు చేశారు.కాగా బుధవారం రోజు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు తనిఖీ చేసి స్వీట్ హౌస్ లోని కళాఖండ్, మిక్సర్ లాంటి తినుబండారాలు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున వాటిని చెత్త బండిలో తరలించి పారవేశారు.నిబంధనల ఉల్లంఘన కింద లక్ష రూపాయల జరిమానవేసి అధికారులు షాపును మూసివేశారు.

## సింగరేణి కోల్ లారీ లోడింగ్- అన్‌లోడింగ్ హమాలీ రేట్ల పెంపు..

### నేటి నుంచి కొత్త రేట్లు అమలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



సింగరేణి కోల్ లారీ లోడింగ్? అన్‌లోడింగ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీ రేట్లను పెంచినట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ పెరిగిన రేట్లు ఈనెల 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చినట్లు తెలిపారు.కొత్తగా అమలులోకి వచ్చిన హమాలీ రేట్లు ఈ విధంగా ఉన్నాయి: 6 టైర్ల లారీ 420/-,10 టైర్ల లారీ ? ?470/-,12 టైర్ల లారీ /-, ఈ రేట్ల పెంపు కోసం కృషి చేసి సహకరించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కా సింగ్, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కోల్ ట్రాన్స్‌పోర్ట్ అధ్యక్షులు అన్వర్ , ప్రధాన కార్యదర్శి , కమిటీ సభ్యులకు, అలాగే లారీ అసోసియేషన్ నాయకులు కర్నూల్ శీనన్న కు ,వారి కమిటీ సభ్యులకు సింగరేణి కోల్ లారీ లోడింగ్ -అన్‌లోడింగ్ హమాలీ వర్కర్స్ యూనియన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.అదేవిధంగా, హమాలీ రేట్ల పెంపు సాధన కోసం నిరంతరం కృషి చేసిన యూనియన్ కమిటీ సభ్యులు, లోడింగ్?అన్‌లోడింగ్ కార్మికులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ యూనియన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.కార్మికుల సంక్షేమం, జీవనోపాధి మెరుగుదలకు ఈ రేట్ల పెంపు ఉపయోగపడుతుందని యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాలక్ష్మి మాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

### హున్సలో పల్లె దవాఖాన ప్రారంభం

**బోధన్, జులై 1 ( జనంసాక్షి ) :**

సాలూర మండలం హున్స గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానా తో పాటు మహాలక్ష్మి మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకలలో బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా స్థానిక సమస్యలను గ్రామస్థులు వివరించగా అందుకు ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. అలాగే రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు కుమ్మన్ పల్లి రోడ్డులో బ్రిడ్జి సమస్యను వివరించగా ఆ పనులను సైతం వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామదేవతల ఆలయాల ముందర సీసీ రోడ్డు మరియు బీరప్ప మందిరం వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని



హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో పాటు పల్లె దవాఖాన అంగన్వాడి భవనం నిర్మాణాలకు స్థలాలు అందించిన దాతలకు గ్రామ సర్పంచ్ మర్కల్ శివ కుమార్, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, హుంస సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఖాజాపూర్ అశోక్, ఇతర పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్

**మంథని, (జనంసాక్షి) :**

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్ కోరారు. బుధవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు ఎస్ ఐ ఆర్ ఫారాలను అందజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని



అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ఎస్ ఐ ఆర్ ఫారాల ద్వారా తమ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని యువతీ యువకులు, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఉప సర్పంచ్ ఎడ్ల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు కన్నూరి సుదర్శన్, కన్నూరి వసుంధర సదానందం. బి ఎల్ ఓ కన్నూరి శ్రీలత, కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శీలం ప్రభాకర్, ఆకుల సురేష్, మిట్ట కొమురయ్య, కొత్త సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి కట్టపై విరిగిన విద్యుత్ స్తంభాలు ..

### పట్టించుకోని విద్యుత్ అధికారులు..

### రోడ్డుపై విద్యుత్ వైర్లు భయాందోళనలో రైతన్నలు..

**గంభీరావుపేట జూలై 01(జనం సాక్షి);**



మొన్నటి ఈదురు గాలులకు ఒకసారిగా విద్యుత్ స్తంభాలు విరిగి నేలకొరిగాయి పట్టించుకోని విద్యుత్ అధికారులు వివరాల్లోకెళితే గంభీరావుపేట మండల కేంద్రంలోని గంగమ్మ గుడి వద్ద కొన్ని రోజుల కింద వచ్చినటువంటి ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగి నేలకోరిగాయి, అక్కడి రైతులు నిత్యం పొలం వద్దకు వెళ్లాలంటే భయం ..భయంగా ..వెళుతున్నారు ఆ విరిగిన స్తంభాల వైర్లకు కరెంటు ఉందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు, విద్యుత్ అధికారులు తెలిసినప్పటికీ అది కాస్త గాలికి వదిలేసారంటూ అక్కడి రైతులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ స్తంభాలు మరమ్మతులు చేపట్టాలని అక్కడి రైతన్నలు కోరుతున్నారు





# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి: సీపీఐ

○తహసీల్దార్, ఎంపీడీవోకు సీపీఐ వినతిపత్రం

○నిరుపేదల గృహ హక్కు కోసం సీపీఐ పోరాటం

**శంకరపట్నం జూలై1 జనంసాక్షి:**
శంకరపట్నం మండలంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శంకరపట్నం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య నేతృత్వంలో డిప్యూటీ తహసీల్దార్ సాయికృష్ణ, ఎంపీడీవో అనితకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన ఓసీ వర్గాలకు చెందిన అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి స్థలం లేక అద్దె ఇళ్లలో, ఇరుకైన గదుల్లో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, గృహ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం కూడా అందించాలని కోరారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు రేగుల కుమార్, బొజ్జ సదానందం, కార్యవర్గ సభ్యులు మోతం రాజయ్య, రెడ్డి మొండయ్య, మహేందర్ రెడ్డి, జానపట్ల దేవయ్య, జానపట్ల జ్యోతి, పిట్టల రాజేశ్వరి, కత్తెరమల్ల వనిత, పోలు సదయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**మల్లాపూర్, జూలై 1,జనంసాక్షి**
మల్లాపూర్ మండలంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయం. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ ముద్దం శరత్, పాలకవర్గ సభ్యులు ముష్కరి రమేష్, గంగరాజం, చంద్రయ్య, నాయకులు రమేష్, శంకర్, నాగరాజు, రాజు, రాకేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ లో మొదటి విడత బీ.ఎల్.ఓ డబీ.ఎల్.ఏ ల సమావేశం

**మల్లాపూర్, జూలై 01(జనం సాక్షి )**



మేజర్ గ్రామ పంచాయతీ లో ప్రత్యేక సమగ్ర సవరణ (రాంఫీ)కార్యక్రమం పై మొదటి విడత బీ.ఎల్.ఓ మరియు బీ. ఎల్.ఏ ల సమావేశం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగినది.బీ.ఎల్.ఓ లు పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్,అల్లె లత –చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య,కాంగ్రెస్ నాయకులు పూంద్ర లక్ష్మా రెడ్డి,ఎర్ర భూమయ్య,భా.రా. స నాయకులు ముద్దం శరత్ గౌడ్,మేకల సతీష్,బీ.ఎల్.ఓ లు గంగా భవాని,వసంత,రాధ,ఎం. రాధ, ఎం.వసంత, రివెన్యూ సిబ్బంది బూరం వంశీ, జీ.పీ. ఓ జల,,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జనగణన లో పాల్గొన్న సూపర్వైజర్లకు, ఎన్యూమారేటర్లకు చెల్లించాలి జిల్లా పరిపాల అధికారికి టీఎస్ యుటిఎఫ్ వినతిపత్రం

**జగిత్యాల జూలై 1 (జనం సాక్షి)**
జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత కు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జనగణన 2027 లో పాల్గొన్న సూపర్వైజర్ లకు, ఎన్యూమరేటర్ లకు రెమ్యూనరేషన్ వెంటనే మంజూరు చేయాలని, అదే విధంగా మే, జూన్ మాసంలో పనిచేసిన జనగాననలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా పరిపాల అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యాంసుందర్,అంబటి భూమేశ్వర్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరిజయంత్ కుమారులు పాల్గొన్నారు.

# ఎస్సై జగదీశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వార్డు సభ్యులు..




**చిగురుమామిడి జులై 1 (జనంసాక్షి):**
ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ ను చిగురుమామిడి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు చెరుకు చిన్న సమ్మయ్య,రాకం అనిల్ కుమార్,పోతర్ల శివాంజనేయులు,పోతరవేణి అనిల్ కుమార్ లు బుధవారం పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించినట్లు తెలిపారు.గ్రామంలో ఎక్కడైనా ఆసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని వాటి సభ్యులకు గుర్తు చేశారు.

# మూకస ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 1(జనంసాక్షి)**
వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదానం సత్రంలో బుధవారం జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా మున్నూరు కాపు వైద్యులను సంఘ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎనలేనివన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం శ్రమించే వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో వైద్యులు సుమన్ రావు, కోయినేని రాజేందర్, నామాల ప్రదీప్, కోయినేని ప్రవీణ్, కోయినేని కీర్తి ప్రియ, పేరుక లహరి, గోలి చందనలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, తోట రాజు, కొండ రాజశేఖర్, సంఘం నాయకులు కూరగాయల కొమురయ్య, మారం కుమార్,కొండ కనకయ్య, ముప్పిడి శ్రీధర్, సగ్గు దేవరాజు నాయకులు పాల్గొన్నారు.



# రామంచలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

○ ఎస్సై జగదీశ్వర్ ను ఘనంగా సన్మానించిన కరీం ఖాన్.. ○ వివిధ పట్టణాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు..






**చిగురుమామిడి జులై 1 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో రోజులపాటు జరిగిన ఉర్సు ఉత్సవాలను దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీం ఖాన్ పెద్ద ఎత్తున నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ కు కరీం ఖాన్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. రెండు రోజులపాటు ఉర్సు ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయని, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని వారు చెప్పారు. దర్గా వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించారు.రామంచలో ఎస్సై ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు.

# షిఫ్టుల వారీగా కళాశాలలను నడపాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

## గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

### ఆసంపెల్లి వినయ్ సాగర్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి

**గంగాధర (జనంసాక్షి):** ఎస్ఎఫ్ఐ గంగాధర మండల కమిటీ ఆధ్వర్యంలో గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సర్వేలో కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం, తాగునీటి సౌకర్యం లేకపోవడం, అబ్బాయిలకు మరుగుదొడ్లు లేకపోవడం, సరిపడా బెంచులు, ల్యాబ్లు లేకపోవడం వంటి అనేక సమస్యల టు విద్యార్థులు చదువుకుంటున్నారని. ఇలాంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను షిఫ్టుల వారీగా నిర్వహించాలని తీసుకుంటున్న నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే చర్యలు చేపట్టకుండా షిఫ్టుల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాల్సిన అధికారులు, వాటిని బలహీనపరిచే విధానాలు అవలంబించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులే తీవ్రంగా నష్టపోతారని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే షిఫ్టుల వారీ కళాశాలల నిర్వహణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అదనపు తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, బెంచులు, అవసరమైన తరగతి గదిలను తదితర అన్ని మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల రానున్న రోజుల్లో విద్యార్థులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ కమిటీ సభ్యులు సనిత్ కుమార్ మరియు నాయకులు ఇమ్రాన్, కుమార్, మణిదీప్, సంతోష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన

### యోగా, ప్రాణాయామంతో దీర్ఘకాలిక వ్యాధులకు దూరం

### కావాలి: కరీంనగర్ జోన్ ఈడీ సోలమన్

**కరీంనగర్ టౌన్, జూలై 1, ( జనంసాక్షి)** డాక్టర్స్ డే సందర్భంగా కరీంనగర్ ఆర్టీసీ జోనల్ ఆస్పత్రిని జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ సందర్శించారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. ఎ.వి. గిరిసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న సోలమన్, యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటి అలవాట్లతో షుగర్, బీపీ, గుండెజబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య క్రమశిక్షణ పాటించడం అత్యంత అవసరమని సూచించారు.సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. గిరిసింహారావు మాట్లాడుతూ, డ్రైవర్లు విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా ఉండాలని, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన వ్యాపకాల వైపు మళ్లాలని సూచించారు.డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి వైద్యులు డా. వసుధ, డా. నోమన్ అలీలను అభినందించారు. అలాగే సీనియర్ వైద్యులు డా. గిరిసింహారావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది విజయ రమణారెడ్డి, సుధారాణి, జ్యోతి, శ్యామల, శ్రీనివాస్ తదితరులతో పాటు 30 మంది అవుట్‌సోర్సింగ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# 50వ డివిజన్‌లో నూతన చౌక ధరల షాపు ప్రారంభం

## పేదలకు ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వమే పంపిణీ చేస్తుంది: కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ బ్యూరో, జూలై 1 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధిలో స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో నూతన చౌక ధరల దుకాణాన్ని బుధవారం రోజున కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా "పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కరోనాకాలం నుండి నేటి వరకు ఉచిత బియ్యాన్ని అందిస్తుందని మోడీ ప్రభుత్వమేనని, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 80 కోట్ల ప్రజానీకానికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అందిస్తూ, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కోట్లాది ప్రజల ఆహార భద్రత కోసం చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో ముందు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత బియ్యం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చూడటమే కాకుండా , ఈ చౌక ధరల దుకాణం ద్వారా నిత్యావసర సరుకులు సామాన్యులకు సులభంగా అందించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. సరుకుల పంపిణీలో గానీ, ప్రభుత్వ సేవల విషయంలో గానీ మీకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, నేరుగా తనను సంప్రదించాలని, సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బోయినపల్లి ప్రవీణ్ రావు స్పష్టం చేశారు.





# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు

### ఎండీ సాహెబ్ హుస్సేన్

**వీణవంక జూలై 1(జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలోని 105వ పోలింగ్ బూత్‌లో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్)కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారి బిఎల్ఓ పద్మతో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించి ఓటరు నమోదు, మార్పులు,చేర్పులు,సవరణల ప్రక్రియ గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుఅత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు,ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఆయన తెలిపారు.బూత్ స్థాయిలో ఎన్నికల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ పద్మతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు,ఓటర్లు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు

- ఎల్లమ్మ తల్లికి,దుర్గమ్మ తల్లికి ముదిరాజుల బోనాలు..
- ఉరకలెత్తిన ఉత్సాహం,యువకుల కేరింతల నడుమ పెద్దమ్మ తల్లి జాతర హావ..



**చిగురుమామిడి జూలై01 (జనంసాక్షి):** చిగురుమామిడి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో భాగంగా బుధవారం పెద్దమ్మ తల్లి బోనాలు,దుర్గమ్మ తల్లి బోనాలు, ఎల్లమ్మ తల్లి బోనాలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప నుండి నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాలు,పోతరాజుల విన్యాసాలు,ఉరకలెత్తిన ఉత్సాహం యువకుల కేరింతల నడుమ గ్రామ శివారులోని ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ పెద్దమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, మత్స్య సంపద మరింత పెరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మతల్లి కరుణించి అందరిని చల్లగా చూస్తే మరో సంవత్సరం జాతరను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు.చిరుకాల వాంఛ అయిన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ ప్రతిష్ట లో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట విజయవంతం కావడంతో ముదిరాజుల్లో చెప్పలేనంత సంతోషం వెలిగిపోతుంది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్, సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, మాజీపెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య, కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్,పొగాకుల సదానందం సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో వంశపారంపర్య అర్చకుడికి ఘన పదవీ విరమణ సన్మానం

**భిక్కనూరు జూలై 01 (జనం సాక్షి)**
భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వరస్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో వంశపారంపర్య అర్చకుడిగా దశాబ్దాల పాటు సేవలందించిన శ్రీ కొడకండ్ల సిద్ధరామశర్మ (సిద్ధగిరిశర్మ) మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఘనంగా పదవీ విరమణ మహోత్సవాన్ని నిర్వహించి ఆయనను సన్మానించారు.సుమారు 1978 సంవత్సరం నుంచి వంశపారంపర్య అర్చకుడిగా స్వామివారికి సేవలందిస్తున్న శ్రీసిద్ధరామశర్మ సేవలను గుర్తించిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా సుమారు 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఆదేశాలతో ఆయనను రెగ్యులర్ అర్చకుడిగా నియమించింది. అప్పటి నుంచి నిరంతరం స్వామివారి సేవలో కొనసాగుతూ ఆలయ ఆచార సంప్రదాయాల పరిరక్షణతో పాటు దేవాలయ చరిత్ర, హక్కుల పరిరక్షణ కోసం పలు సందర్భాల్లో న్యాయపోరాటం చేసి విశేష సేవలు అందించినట్లు పలువురు కొనియాడారు.



ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, న్యలకంటి రాజేశ్వర శర్మతో పాటు ఉమ్మడి జిల్లా అర్చక సంఘం ప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయపున: నిర్మాకమిటీ చైర్మన్ లింబద్రి, సభ్యులు దయాకర్ రెడ్డి, నీల అంజయ్య, సదాశివ మహంత్, మాజీ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సిద్ధరామశర్మకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడింది.



## మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్ చేతుల మీదుగా సిద్ధరామశర్మకు సన్మానం

**భిక్కనూరు జూలై 01 (జనం సాక్షి):**
శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రం భిక్కనూరులో వంశపారంపర్య అర్చకులు శ్రీకొడకండ్ల సిద్ధరామశర్మను భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, సిద్ధరామశర్మను కలిసి ఘనంగా సన్మానించారు, అనంతరం ఆయన దేవాలయానికి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు,ఆలయ సంప్రదాయాల పరిరక్షణలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొంటూ పదవీవిరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

### గన్నేరువరం మానేరు నది పై వంతెన ప్రారంభ ఏర్పాట్ల కోసం

## ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ పర్యవేక్షణ

**గన్నేరువరం, జూలై 01 (జనంసాక్షి):**
గన్నేరువరం నుండి కరీంనగర్ వరకు మానేరు నదిపై వంతెన నిర్మాణం మంజూరు కాగా మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్, రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వంతెన పనుల ప్రారంభ కార్యక్రమానికి ఏర్పాట్ల పరిశీలించేందుకు రాష్ట్ర ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ గన్నేరువరంలోని సమ్మక్క వద్ద నుండి ప్రారంభమై మానేరు వాగు లో సాయి టెస్ట్ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి పర్యవేక్షించారు. వీరి వెంట ఎస్ఈ,ఈఈ,డిఈ, డివైఈ, ఏఈ వారి వెంట ఉన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షులు బొడ్డు సునీల్, మండల సర్పంచ ల ఫోరం అధ్యక్షులు కటకం తిరుపతి,చిట్కురి అనంతరెడ్డి,గన్నేరువరం సర్పంచ్ లచ్చినర్సు,ఉప సర్పంచ్ రామంచ స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సంగు వేణు, బుర్ర తిరుపతి గౌడ్,వార్డ్ మెంబర్లు విజేందర్, సాయి లో పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..



**సైదాపూర్ జూలై 1 (జనం సాక్షి)**
ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారీ పడిన ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ లో చోటు చేసుకుంది. ఏక్లాస్పూర్ గ్రామానికి చెందిన నగేష్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారీ కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ దవఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ లొని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు కాగా నిరుపేద కుటుంబానికి చెందిన నగేష్ ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు,మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్,గీత కార్మికులు కోరుతున్నారు.

# పేరు మారిన.. సేవల తీరు మారలే..




- **హాస్పిటల్ అభివృద్ధికి నోచుకునేది ఎప్పుడు..?**
- **50 100 పడకల ఆసుపత్రి మాటలకే పరిమితమా..**
- **ఇప్పటికీ అందుబాటులో లేని గైనిక్ డాక్టర్..**
- **మాజీ మంత్రి వచ్చిన ఫలితం శూన్యం..**
- **ఇప్పుడైనా ఆసుపత్రి రూపురేఖలు మారేనా.?**
- **50 వంద పడకల ఆసుపత్రి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాం సూపర్డెంట్ సంగీత్...**

**జనంసాక్షి జూలై 01 గాంధారి:**
పీహెచ్సీ నుండి సిహెచ్సి గా ఆసుపత్రి పేరు మార్చినంత మాత్రాన సేవల తీరు మాత్రం మారలేదు. మాత్రంఅసలే వర్షాకాలం వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రభవించి అధిక సంఖ్యలో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది సీజనల్ వ్యాధులు కాబట్టి ఇప్పటికే అరకురా వసతులతో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తూతూ మంత్రంగా ఉన్నత స్థాయి అధికారులు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పడమే తప్ప ఆసుపత్రి అభివృద్ధిని దాఖలు లేవు. వివరాల్లోకి వెళ్తే గాంధారి మండల కేంద్రంలో ఉన్న సిహెచ్ సి గా ఉన్న ఆసుపత్రి ఓవైపు వైద్యులు గైనిక్ 24 గంటల సేవలకు పూర్తి కొనసాగకుండా కేవలం నామాత్రానికే పరిమితమయ్యాయి.

**హాస్పిటల్ అభివృద్ధికి నోచుకునేది ఎప్పుడు....?**
ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి జరగకపోగా ప్రజలకు అందాల్సిన వైద్యం పూర్తిస్థాయిలో అందడం లేదు. అప్పట్లో మాజీ మంత్రి హరీష్ రావు గాంధర్ కి విచ్చేసిన తరుణంలో హాస్పిటల్ సమస్య గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆసుపత్రి అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని మాట ఇచ్చారు కానీ ఇప్పటికీ ఆస్పత్రి అభివృద్ధి చెందిన దాఖలాలు కనబడడం లేదు కేవలం హరీష్ రావు వచ్చిన తరుణంలో మాత్రం పిఎస్సి గా ఉన్న ఆసుపత్రి సిహెచ్ మార్చడం అంతకుమించి ఏం జరగలేదని గ్రామస్తుల వాదన. హాస్పిటల్కు ఎంతమంది ప్రముఖులు వచ్చినప్పుడే మాత్రం ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడేలా అభివృద్ధికి కృషి చేస్తామని మాటలు ఇవ్వడం తప్ప ముందుకు వెళ్లిన దాఖలాలు లేవని గ్రామస్తుల వాదన. రోజువారీగా విధులకు హాజరయ్యేందుకు డే అండ్ నైట్ డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండకపోగా కేవలం నర్సులతో కాలం వెళ్లదీస్తున్నారని మరియు అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రసూతి సమయంలో కేవలం గైనిక్ డాక్టర్ అందుబాటులో లేక కామారెడ్డి బాన్సువాడ ఆసుపత్రులకు రిఫర్ చేయడమే జరుగుతుందని పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు డాక్టర్లు గైనిక్ డాక్టరు సిబ్బంది పూర్తిస్థాయిలో ఉంటే అన్ని రకాల రోగులకు పలు సేవల అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.



**వంద పడకల ఆసుపత్రి అయ్యేది ఎప్పుడు..**
చుట్టూ 45 గ్రామపంచాయతీలు వాటిని ఆనుకొని చిన్న చిన్న పల్లెటూర్లు మొత్తం మీదుగా దాదాపు అతి ముఖ్యమైన సేవలో ముఖ్యమైన ఆరోగ్య విషయం పట్ల సిఎస్సి ఆసుపత్రిగా కొనసాగిస్తూ వైద్య సేవలు కూడా అందుబాటులో లేకపోవటం పై తీవ్ర విమర్శలు ఉన్నాయి. 45 గ్రామపంచాయతీ జనాభా మొత్తానికి 30 పడకల ఆసుపత్రి ఏం సరిపోతుంది అని ఇది ఎవరికైనా చెప్తే కూడా నవ్వుకుంటారని గ్రామస్తుల వాదన. ప్రముఖులు వచ్చి వరాల జల్లు ప్రకటించి వంద పడకల 50 పడకల ఆసుపత్రి చేస్తామని చెప్పడం తప్ప ఇప్పటివరకు చేసింది లేదని ఇకనైనా అధికారులు స్పందించి ఆ విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**వీఐపీలు వస్తేనే అందరి డాక్టర్లు హాజరు..**
హాస్పటల్లో సందర్శించడానికి ఎవరైనా విఐపి లు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులు వస్తున్నారంటే తప్ప హాస్పిటల్ సిబ్బంది అయినా 42 మంది పూర్తిస్థాయిలో హాజరవుతారు కానీ రోజు 42 మంది సిబ్బంది ఉండాల్సింది ఉండగా కేవలం విఐపి లు ఎవరు రాకపోతే అక్కడ కంటికి కనిపించే సిబ్బంది పదవ సంఖ్యలోనే సిబ్బంది ఉంటారు.

**నా వంతు కృషి చేస్తా పైడి ఎల్లారెడ్డి..**
మనకుందారి మండల కేంద్రం పర్యటనకు విచ్చేసిన భాజపా సీనియర్ నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి హాస్పిటల్ పరిస్థితిని చూసి చలించిపోయి ఇలా ఇష్టానుసారంగా పిచ్చి మొక్కలు పెరుగుతూ ఉంటే ఇంకా రోగులు హాస్పిటల్ చూడడానికి కూడా అంద విహీనంగా ఉందని తక్షణమే హాస్పిటల్ కు సంబంధించిన స్థలం మొత్తం పూర్తిగా చదును చేసి అవసరమైతే తన వంతు సహాయం చేయడానికి ముందున్నానని మీడియా ముఖంగా తెలిపారు.

**వాస్తవానికి వంద పడకల ఆసుపత్రి అవసరమే ఇన్చార్జి సూపర్డెంట్ సంగీత్...**
గాంధారి మండల కేంద్రంలో కొలువైన హాస్పిటల్ కేవలం 30 పడకలు సరిపోవని ఈ విషయం అప్పటి మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి ప్రస్తుత ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని. మేజర్ గ్రామపంచాయతీలో ఒకటైన గాంధారి 45 జీపీ లేదు చుట్టూ పల్లెటూర్లు ఉండడంతో అధిక సంఖ్యలో రోగులు వస్తారని కేవలం 30 పడకలు సరిపోవని ఇదివరకే ఉన్నత స్థాయి అధికారులతో కలిసి నివేదిక సమర్పించామని వాటిని అమల్లోకి తీసుకొస్తే బాగుంటుందని ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ సంగీత్ పేర్కొన్నారు.





## పిట్లం నూతన లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**పిట్లం జూలై 01(జనంసాక్షి)**

పిట్లం మండల కేంద్రంలోని 2026-27 సంవత్సరానికి సంబంధించిన నూతన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సంవత్సరం గాను నూతన అధ్యక్షుడిగా ప్రమోద్ కుమార్ పటేల్, కార్యదర్శిగా మారుతి రెడ్డి, కోశాధికారిగా అఖిల్ సాయి బాలు, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రమోద్ మాట్లాడుతూ... క్లబ్ సభ్యులందరూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నియమ నిబంధనతో నిర్వహిస్తానని తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ యొక్క మూల సూత్రం వి సర్వ్ అనే ఆశయాన్ని కట్టుబడి పిట్లం పరిసరాల ప్రాంతాలలో సమాజ సేవకు మరింత విస్తృతం చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు క్లబ్ సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సిరికొండ అభివృద్ధి దిశగా కీలక భేటీ ?

## ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని కలిసిన వి.డి.సి సభ్యులు



**సిరికొండ జూలై 1 (జనంసాక్షి):** సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ (వి.డి.సి) నూతనంగా ఎన్నికైన సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి నూతన వి.డి.సి సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం వి.డి.సి సభ్యులు గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మండల కేంద్రంలో అంగడి బజార్ కోసం 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, సంబంధిత అంశాన్ని పరిశీలించి పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే చిన్నవాల్గొట్ గ్రామానికి వెళ్లే రహదారి దురవస్థపై కూడా సభ్యులు వివరించగా, త్వరలోనే సిరికొండ నుండి చిన్నవాల్గొట్ వరకు రోడ్డు పనులు పూర్తిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వి.డి.సి సభ్యులు రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాయన్న, వైస్ చైర్మన్ శివ, క్యాషియర్ రాజా గణేష్ గౌడ్, కార్యదర్శి రాజన్న, సలహాదారులు తాళ్ల శ్రీనివాస్, దాసు తదితరులు పాల్గొన్నారు.



**నిజాంబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని**

**కేకే తండాలో జనం సాక్షి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో**

**ఇందల్వాయి (జనంసాక్షి):**

బుధవారం ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు నోట్ బుక్కులు,పెన్నులు,పెన్సిళు ,,ఎనర్జీ డ్రింకులు,జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు..పాఠశాల అవరణలో లయన్స్ క్లబ్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యాతిథిగా లయన్స్ జోన్ చైర్మెన్ అబ్బాయి లింబాద్రి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు..పోటీతత్వంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.రాఘవేందర్, చింతల గంగాదాస్, కోశాధికారి అంకం రాజేందర్,వెంగల్ పాడ్ ఉప సర్పంచ్ మహిపాల్ నాయక్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యెర్రగుంట కృష్ణవేణి, ఉపాధ్యాయులు శిరీష,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## గడ్కోల్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కప్ప తల్లి ఆట ? వర్షాల కోసం ప్రత్యేక కార్యక్రమం

**సిరికొండ జూలై 1 (జనంసాక్షి):**

సిరికొండ మండలం లో గడ్కోల్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాల కోసం ప్రత్యేక ఆచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయంగా "కప్ప తల్లి ఆట" ఆడడం జరిగింది. గ్రామంలో వర్షాభావ పరిస్థితులు తగ్గి మంచి వర్షాలు కురవాలని కోరుతూ గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులు, మహిళలు, పెద్దలు కలిసి గ్రామంలో సంప్రదాయ పాటలతో వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వ్యవసాయంపై ఆధారపడిన గ్రామానికి సమయానికి వర్షాలు కురవడం అత్యంత అవసరమని, అందుకే గ్రామ సంప్రదాయాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ప్రజారోగ్య సేవలో వైద్యుల పాత్ర అమూల్యం ?

### డాక్టర్స్ డే సందర్భంగా సిరికొండ పీహెచ్‌సీలో వేడుకలు



**సిరికొండ జూలై 1 (జనం సాక్షి):**

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యుల సేవలను గుర్తిస్తూ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్న వైద్యురాలు డా. ప్రణవి గారిని ఏఎన్ఎం స్వప్న శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం స్వప్న మాట్లాడుతూ, వైద్యం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా మనుషుల ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ అని అన్నారు. డాక్టర్లు అంటే 24 గంటల సేవకు అంకితమైనవారని, రాత్రింబవళ్లు రోగుల కోసం నిరంతరం శ్రమిస్తూ సేవలందించడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. డా. ప్రణవి వంటి అంకితభావం కలిగిన వైద్యులతో కలిసి పనిచేయడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఇటువంటి వైద్యుల సేవలు ప్రజారోగ్య వ్యవస్థకు బలమని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్య రంగంలో సేవలందిస్తున్న డాక్టర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని డా. ప్రణవి గారిని అభినందించారు.

## విద్యాభివృద్ధికి ఆదర్శంగా సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ?

### ప్రాథమిక పాఠశాల అదనపు గదులకు

### 5 నెలల గౌరవ వేతనం విరాళం



సిరికొండ జూలై 1 (జనం సాక్షి): సిరికొండ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రీ ప్రైమరీ శాంక్షన్ కావడంతో విద్యార్థుల సంఖ్య పెరిగి తరగతి గదుల కొరత ఏర్పడింది. ఈ సమస్యను గమనించిన సిరికొండ గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ గారు వెంటనే స్పందించి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి తన 5 నెలల గౌరవ వేతనాన్ని పూర్తిగా విరాళంగా ప్రకటించారు. గ్రామ విద్యాభివృద్ధి, చిన్నారుల భవిష్యత్తు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలను రేపుతోంది. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా ముందుకొచ్చి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ మల్లెల సాయిచరణ్ గారి సేవా దృక్పథాన్ని అందరూ ప్రశంసి స్తున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరేష్ , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సర్పంచ్ గారి సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల అవసరాలను ముందుగా గుర్తించి స్పందించడం నిజంగా అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభన్ పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం

**భిక్కనూరు జూలై 01 (జనం సాక్షి):**



భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులకు శాలువాతో పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా సన్మానించారు, ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు,రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు నిత్యం అంకితభావంతో పనిచేస్తున్నారని వారి సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం డాక్టర్స్ డే నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు,ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవన విధానంలో జీవించడానికి వైద్యపరంగా కావలసిన వైద్యం అందించడంలో ముందుంటామని సూచించారు, ఈక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, దేవాలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు నీల అంజయ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,సిబ్బంది సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్లకు మరమ్మత్తులు చేయించిన

## సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్

**పిట్లం జూలై 01 (జనం సాక్షి)**



పిట్లం మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా నుండి ఇంద్ర గాంధీ చౌరస్తా వరకు గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఏర్పడిన గుంతలను బుధవారం పూడ్చినట్లు స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాల కారణంగా రోడ్డు ధ్వంసం అవ్వడం వల్ల వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. గుంతలను పూడ్చడంతో మండల గ్రామస్తులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ స్థానిక సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పారిశుద్ధ్య పనులు మండల కేంద్రంలో వర్షం కారణంగా ఎక్కడైనా లోపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



## వీణవంక పూర్వ ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఔదార్యం

### పూర్వ పాఠశాలకు పోర్టబుల్ సౌండ్ సిస్టం వితరణ

**వీణవంక జులై 1(జనం సాక్షి)**
వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంకలో 2009 నుండి2023 వరకు సుమారు14 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగరీత్యా బదిలీపై జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ పాఠశాల జమ్మికుంటకు బదిలీపై వెళ్లిన మ్యాకమల్ల శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ తను పనిచేసిన పూర్వ పాఠశాలకు12000 రూపాయల విలువైన పోర్టబుల్ సౌండ్ సిస్టం ను అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.సౌండ్ సిస్టం ను జిల్లా విద్యాధికారి ఎన్ ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి కి అందించారు.గణిత ఉపాధ్యాయునిగా బోధనతోపాటు ఎన్సీసీ ఆఫీసర్ గా,ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉన్న సమయంలో అట్టి బాధ్యతలను కూడా నిర్వర్తించినట్లు హెచ్ఎం పులి అశోక్ రెడ్డి, విద్యాధికారికి క్లుప్తంగా వివరించగా జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సేవలను అభినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు,పూర్వ ఉపాధ్యాయుడు ముల్కల విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన విద్యార్థుల కోసం విరాళాలు సేకరించి వారి పేరున ఫిక్స్ డిపాజిట్ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు.ఎన్సిసి ఆఫీసర్ గా విద్యార్థుల్లో క్రమశిక్షణ,దేశభక్తిని పెంపొందించడం తోపాటు సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసి విద్యార్థుల్లో సామాజిక స్పృహ,చైతన్యాన్ని,సేవా భావాన్ని పెంపొందించేందుకై అహర్నిశలు కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**మంథని, ( జనంసాక్షి ) :**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష× తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, బోధనా పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మంథని పట్టణంలో కొనసాగు తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరి శీలించారు. ఆ తర్వాత కమాన్ పూర్ మం డలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాల యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలల్లో అదనపు మౌలిక వసతులు అవసరమైతే సంబంధిత ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని సక్రమంగా నింపడంలో అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరు నుంచి తప్పనిసరిగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి, నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కమాన్ పూర్ మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, మిగిలిన రీనోవేషన్, తుదిదశ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలో కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని తహసీల్దార్ అరిఫోద్దిన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, ఏఈ పి.ఆర్.జగదీష్, ఆర్ఐ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో గ్రామ సర్పంచ్



**ముస్తాబాద్**
మండలం బంధనకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , అధ్వర్యంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలను మనమే కాపాడుకోవాలి ప్రైవేట్ పాఠశాల ముందు కాదు ప్రభుత్వ పాఠశాల ముందు, విద్యావంతులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు తో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే గురువులు తెలుగు మీడియం తో ఇంగ్లీష్ మీడియం కూడా బోధన అందిస్తారు. గ్రామంలో ఉన్నటువంటి కుల సంఘాలు యువకులు పెద్దమనుషులు మన ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పావని శ్రీలత మానస, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కస్తూరి యాదమ్మ ,ఒకటో వార్డు మెంబర్ సౌమ్య, వార్డ్ మెంబర్ యాదగిరి గౌడ్ , పేరెంట్స్ పాల్గొనడం జరిగింది

## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలి

### ఓటర్లకు బీఎల్ఓ లు సహాయం అందించాలి:తాసిల్దార్ ఫారుక్




**ముస్తాబాద్ జులై 01 జనం సాక్షి**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలని తాసిల్దార్ ఫారుక్ ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని మండల కేంద్రాల పరిధిలో బుధవారం నిర్వహించగా, పలు సూచనలు చేశారు. మండల తాసిల్దార్ పార్క్ మాట్లాడుతూ. బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ) లు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఫారాలతోపాటు ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తీసుకోవాలని.సూచించారు. ఫారంలో అన్ని వివరాలు పక్కాగా నింపాలని ఆదేశించారు. అన్ని వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. డిపిటి తాసిల్దార్ అపర్ణ, ఆర్ ఐ ప్రవీణ్, 22 గ్రామాల జిపిఓలు, బి ఎల్ వో లు,అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## ఆర్టీసీ కార్గో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తాం సీపీఐ హెచ్చరిక

**కరీంనగర్ టౌన్, జూలై 01,( జనం సాక్షి)**
లాభాల బాటలో సాగుతున్న ఆర్టీసీ కార్గో సేవలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేకపోతే సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. బుధ వారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లా డుతూ, గత ప్రభుత్వం ఆర్టీసీ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చే లక్ష్యంతో కార్గో సేవలను ప్రారంభించిందని, వాటి ద్వారా సంస్థకు గణనీయమైన ఆదాయం లభించింద న్నారు. ప్రస్తుతం కార్గో సేవలు ఏటా రూ.100 నుంచి రూ.120 కోట్ల వరకు ఆదాయం సమకూరుస్తున్న ప్పటికీ, అప్పుల సాకుతో ప్రైవేటీకరణకు ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు.కొత్త ఒప్పందం ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని, దీంతో కార్గోపై ఆధారపడి జీవనం సాగిస్తున్న 500 మందికి పైగా హమాలీల ఉపాధి ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్టీసీ కార్గో ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని, లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని పంజాల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## దశాబ్దాల చరిత్ర గలిగిన నర్మాల ఎగువ మానేర్ ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికతీత చేపట్టాలి

### ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించిన నర్మాల ప్రాజెక్టు పరిరక్షణ సమితి



**గంభీరావుపేట జూలై 01 (జనం సాక్షి);**
సిరిసిల్ల జిల్లాలో చరిత్రాత్మక ఎగువ మానేరు ప్రాజెక్ట్ దశాబ్దాల చరిత్ర కలిగి ఉంది ఈ ప్రాజెక్టు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకోవడంతో దానిపై ఆధారపడిన రైతాంగం 18 వేల ఎకరాలు నష్టపోయే ప్రమాదం ఉందని గతంలో వచ్చిన వరదల కారణంగా ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న ఆప్రాన్ పూర్తిగా కొట్టుకుపోయిందని దీనివల్ల ప్రాజెక్టు పునాదులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని యుద్ధ ప్రాతిపదికన అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆఫ్రాన్ నిర్మాణం చేపట్టవలసిన అత్యవసరం ఏర్పడిందని అలాగే ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల సమయంలో ప్రవాహ ఉధృతిని తగ్గించడం అవసరమైన నీటి తోట్లు శాస్త్రీయంగా నిర్మించాలని గొలుసుకట్టు కాలువలు శిథిలమైనవి వాటిని పునః ద్ధరించాలని కాలువలకు ఉన్న షెటర్లు తుప్పు పట్టి విరిగిపోయి ఉన్నందున వాటిని మార్చాలని కాల్వలకు గండ్లు పడకుండా ఇరువైపులా ప్రతిష్టమైన లైనింగ్ బంధభస్తు పనులు చేపట్టాలని మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల దశాబ్దాలు గా కురుస్తున్న వర్షాలు ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న మట్టి ఇసుక కారణంగా ప్రాజెక్టులోకి సగానికి పైగా పూడిక పేరుకుపోయిందని పూడిక తీయాలని స్థానిక రైకంగం ఆందోళన చెందుతుందన్నారని మానవతా దుకృతంతో నర్మాల ఎగువ మానేర్ లో పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకోవడం కోసం ప్రాజెక్ట్ లో పూడిక తీయడంతో పాటు మరమ్మత్తు పనులు చేపట్టాల్సిందిగా కమిటీ ప్రతినిధులు ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు, ఆదిశ్రీనివాస్ ను కలిసిన వారిలో నర్మాల ప్రాజెక్ట్ పరి రక్షణ సమితి కన్వీనర్ గుఃటి వేణు కో కన్వీనర్ లు చాకలి రమేష్ , బొజ్జ కనకయ్య, మార్వాడి సుదర్శన్ చెన్నమనేని పురుషోత్తం రావు, బండారి బాల్ రెడ్డి, చెక్కపల్లి శ్రీనివాస్, గడ్డం వరలక్ష్మి, లు కలిసి వినతిపత్రం అందజేశారు,